www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 1 ఫిబ్రవరి 2025



తిరుపతి రైల్వేస్టేషన్‌లో జిఎం తనిఖీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



తిరుపతి రైల్వేస్టేషన్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ శుక్రవారం తనిఖీ చేశారు. రైల్వేస్టేషన్‌లో రూ.311 కోట్లతో చేపట్టిన ప్రధాన పునరాభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. తిరుచానూరు, రాజంపేట, కడప రైల్వేస్టేషన్లను తనిఖీ చేశారు. ఆయనతో పాటు గుంతకల్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు. నిర్దేశిత గడువులోపు స్టేషన్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

భూములు భారమాయే..!



నేటినుంచి భారం కావడంతో గూడూరులో రిజిస్ట్రేషన్లకు కిటకిటలాడిన వైనం

రిజిస్ట్రేషన్ భారం 25శాతం
జిల్లాలో రోజుకు రూ.80 లక్షల భారం
రిజిస్ట్రేషన్‌దారుల్లో తీవ్ర అసంతృప్తి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1 నుంచి (నేటినుంచి) 20-25 శాతం వరకు రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచుతూ జీవో జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉన్న 16 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లోనూ భారం తీరును పరిశీలిస్తే దాదాపు 80 లక్షల పైనే భారం పడనుంది. దీంతో రిజిస్ట్రేషన్‌దారులు, బిల్డర్లు అసంతృప్తితో పెదవి విరుస్తున్నారు. జగన్ ప్రభుత్వంలో రెండుసార్లు భారం మోపగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రిజిస్ట్రేషన్ భారం మోపడంపై 'ఖజానా' నింపుకోవడం కోసమే ప్రభుత్వాలు ఇలా చేస్తున్నాయని మండిపడుతున్నారు.

తిరుపతి జిల్లాలో జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంతో పాటు 16 రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఎక్కువగా రిజిస్ట్రేషన్ జరిగే తిరుపతి అర్బన్, రూరల్, రేణిగుంట, చంద్రగిరి, శ్రీకాళహస్తి, తొట్టంబేడు, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు ప్రాంతాల్లో ఎక్కువగా రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. డెవలప్‌మెంట్ ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో భూముల ధరలూ ఎక్కువే. మిగిలిన సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రోజుకు 10 డాక్యుమెంట్లు లోపు రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. సరాసరి లెక్కిస్తే రోజుకు 250 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ఒక్కో కార్యాలయంలో సరాసరి 20 లక్షలు స్టాంప్ డ్యూటీ కడుతుంటారు. ఈ లెక్కన పెరిగిన 20 శాతం లెక్కన లెక్కిస్తే ఒక్కో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 5లక్షల రూపాయలు అదనంగా ఆదాయం రానుంది. 16 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రోజుకు 80 లక్షలు, నెలకు 24 కోట్ల ఆదాయం రానుంది.

భూముల మార్కెట్ ధరల పెంపు

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుంచి భూముల మార్కెట్ ధరలు, రిజిస్ట్రేషన్ రేట్లు పెరగనున్నాయి. ఆయా ప్రాంతాల అభివృద్ధి ప్రాతిపదికన 10-20శాతం పెంపు ఉండనుంది. నగర పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో నిర్మాణ విలువలపైనా 6శాతం వరకు పెంపు ఉంటుంది. పెంకుటిళ్లు, రేకుల షెడ్లు, ఇతర వాటికి చదరపు అడుగుకు 740, 580, 420 వసూలు చేస్తారు. ఫ్లాట్లకు(గ్రౌండ్, ఫస్టు, సెకండ్ ఫ్లోర్) రూ.1,490, రూ. 1,270, రూ.900 వసూలుకు నిర్ణయించారు.

గూడూరు కార్యాలయం కిటకిట : నందకిషోర్, సబ్‌రిజిస్ట్రార్

ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ విలువల సవరణ అమల్లోకి రానున్న నేపథ్యంలో గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం కిటకిటలాడింది. వైసిపి మాదిరి ఏడాదికి రెండుసార్లు పెంచకుండా ముందుగానే ప్రజల నుంచి పెంపుదలపై అభ్యంతరాలు, సూచనలు స్వీకరించి పెంచింది. ఈ క్రమంలో భారీగా తరలివచ్చి భూములు, స్థలాల రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

మరీ దారుణం : కల్యకుంట్ల దేవేంద్ర, బిల్డర్, తిరుపతి



ఏడాదికి రెండు మూడు బిల్డింగ్లు కట్టి అమ్ముతుంటాను. పార్టీ దగ్గర నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకుని, బిల్డింగ్ కట్టిన తరువాత వాళ్లకు రిజిస్ట్రేషన్ చేయిస్తాను. నా ద్వారా ప్రభుత్వానికి రెండుమార్లు రిజిస్ట్రేషన్ జరుగుతుంది. అమాంతంగా పెంచిన భారంతో నాపై రెండుసార్లు భారం పడుతుంది. రిజిస్ట్రేషన్ భారం తగ్గించుకునేలా ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఈరోజు తిరుపతి రూరల్ మల్లంగుంట వద్ద స్థలాన్ని కొన్నాను. మార్కెట్ విలువ ప్రకారం లక్షా 24వేల రూపాయలు స్టాంప్ డ్యూటీ కట్టాలని చెప్పారు. అదే ఫిబ్రవరి 1వ తేదీ కట్టాలంటే లక్షా 55వేలు చెల్లించాల్సి వచ్చేది. అంటే దాదాపు 30వేలు అదనంగా కట్టాల్సి ఉండేది.



సిపిఎం జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి వి.నాగరాజు


సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సుందరయ్యనగర్‌లో పతాకావిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నెల్లూరులో ఫిబ్రవరి 1-3 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల ప్రారంభసూచికగా తిరుపతి సుందరయ్యనగర్‌లో జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మహాసభల్లో ప్రజా సమస్యలపై చర్చించి కర్తవ్యాలు రూపొందించుకుంటామన్నారు. మూడో తేదీ జరిగే బహిరంగసభకు జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి నరేంద్ర అధ్యక్షత వహించారు.

- **గూడూరులో** సిపిఎం ఆర్గనైజర్ జోగి శివకుమార్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్న సిపిఎంను ఆదరించాలని కోరారు.
- **పాకాలలో** సిపిఎం కార్యదర్శి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఆటోసంఘం నాయకులు దేవేంద్ర, హరిబాబు, గజేంద్ర, రవి, నూరు, గిరి, వినాయక పాల్గొన్నారు.



- **పుత్తూరు టౌన్** అంబేద్కర్ సర్కిల్ వద్ద గోడపత్రాలను పుత్తూరు కార్యదర్శి ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.

ఎన్నో ఊహలు... ఎన్నో ఆశలు..

కేంద్రానికి ఐఐటి, ఐజర్ ప్రతిపాదనలు
పాకాల కోచ్ ఫ్యాక్టరీ కల నెరవేరేనా..?
కేంద్ర బడ్జెట్‌పై జిల్లావాసుల ఆశలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఎన్‌డిఎలో భాగస్వామ్యం అయ్యింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లోనూ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని కూటమి ఎంపిలు ఆశిస్తున్నారు. మరోపక్క ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రాంతం కావడంతో బాలాజీ రైల్వే డివిజన్, సిఆర్ఎస్ అభివృద్ధి, పాకాల కోచ్ ఫ్యాక్టరీల నిర్మాణానికి నిధుల కేటాయింపు ఉంటుందన్న ఆశతో జిల్లా ప్రజానీకం ఎదురుచూస్తోంది. 2015లో అట్టహాసంగా భూమిపూజ చేసి ఏర్పేడు వద్ద 525 ఎకరాలు ఐఐటికి, 256 ఎకరాలు ఐజర్‌కు భూమిని కేటాయించారు. తొమ్మిదేళ్ల కాలంలో సొంత భవనాలను నిర్మించుకోగలిగారు. ఇప్పటివరకూ ఐఐటిలో పది ఎకరాల స్థలంలోనే పరిపాలనా భవనం, హాస్టల్స్, ఉద్యోగుల క్వార్టర్స్ నిర్మించారు. 2022 బడ్జెట్‌లో 1100 కోట్లు కేటాయించారు. బిల్డింగ్ నిర్మాణానికే 800 కోట్లు అయ్యింది. మిగిలినవి మౌలిక వసతులకు ఖర్చు చేశారు. 2023, 2024లోనూ ఐఐటికి అసలు రూపాయి కూటా కేటాయించలేదు. అయితే తిరుపతి ఐఐటి యాజమాన్యం మరో 15 ఎకరాల్లో అదనపు భవనాలు కట్టాల్సి ఉందని, ఫ్యాకల్టీ సౌకర్యాలు కల్పించాలంటే మరో 1200 కోట్లు అవసరమని కేంద్రానికి ప్రతిపాదన పంపారు. అలాగే ఐజర్‌కు అత్యాధునిక ల్యాబ్, హాస్టల్స్, అదనపు భవనాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి 500 కోట్లు కావాలని ఐజర్ యాజమాన్యం ప్రతిపాదన పంపింది. ఐజర్‌కు 2022లో కేటాయించిన రూ.300 కోట్లు తప్ప, ఆ తరువాత నిధుల్లేని పరిస్థితి. మొదటి దశ నిర్మాణాలు పూర్తయినా, విద్యార్థులకు తరగతులు జరుగుతున్నప్పటికీ అధికారికంగా భవనాలను ప్రారంభించుకోకపోవడం గమనార్హం.

రేణిగుంట సిఆర్ఎస్‌లో గూడ్స్ రైలు తయారీ ప్రతిపాదన ఉంది. తిరుచానూరు రైల్వేస్టేషన్ నిర్మాణం పూర్తయినా, ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడనుంచి రైళ్ల రాకపోకలు జరగకపోవడం గమనార్హం. అంతర్జాతీయ విమానాశ్రయమని పేరున్నా విదేశాలకు ఒక్క విమానం ఎగరలేదు. పాకాల జంక్షన్ కేంద్రంగా రైల్వేకోచ్ ఫ్యాక్టరీ తయారీ కోసం కేంద్రం హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న శనివారం ప్రవేశపెట్టనున్న ఆర్థిక, రైల్వే బడ్జెట్‌లో ఏమాత్రం అమలుకు నోచుకుంటాయో, ఎంత నిధులు కేటాయిస్తారో వేచి చూడాల్సిందే. చిత్తూరు ఎంపి దుగ్గుమళ్ల ప్రసాదరావు మాత్రం కూటమి ప్రభుత్వంగా కేంద్రానికి అన్నీ నివేదించామని, న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

'తొక్కిసలాట' పునరావృతం కాకూడదు

పకడ్బందీగా రథసప్తమి వేడుకలు
ఆర్జితసేవలు, బ్రేక్‌దర్శనాలు రద్దు
టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడి

ప్రజాశక్తి -తిరుమల

తిరుపతిలో జనవరి 8న జరిగిన దురదష్ట ఘటనను దష్టిలో పెట్టుకొని రథసప్తమికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. శుక్రవారం తిరుమలలో టిటిడి పాలకమండలి సమావేశం జరిగింది. అనంతరం బిఆర్‌నాయుడు, ఈవో శ్యామలరావుతో కలిసి మీడియాతో మాట్లాడారు. రథసప్తమికి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏడు వాహనాలపై రథసప్తమి రోజు స్వామివారు భక్తులకు దర్శనమిస్తారన్నారు. రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు ఆరోజు తిరుమలకు వస్తారని అంచనా ఉందన్నారు. రద్దీని దష్టిలో ఉంచుకొని రథసప్తమి నాడు అన్ని ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు లేఖలపై విఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు తిరుపతిలో ఎస్ఎస్‌డి టోకన్లు జారీ నిలిపివేస్తున్నామన్నారు. భక్తుల మధ్య తోపులాటకు తావులేకుండా ఆక్టోపస్, ఎన్‌డిఆర్ఎఫ్, ఏపిఎస్పీ, అగ్నిమాపక దళాలు పనిచేస్తాయని తెలిపారు. వాహనసేవలను తిలకించేందుకు గ్యాలరీల్లో వేచిఉండే భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెస్ రాజు, భాను ప్రకాష్ రెడ్డి, పనబాక లక్ష్మి, ఆనంద్ సాయి, శాంతారామ్, నన్నపనేని సదాశివరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మణికంఠ చందోలు, సీఈ సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఆలయ నాలుగు మాడావీధుల్లో ఏర్పాట్లను పరిశీలించారు.

'స్థానిక' ఆలయాల్లోనూ ఏర్పాట్లు

తిరుపతి సిటి : తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే రథసప్తమి వేడుకలకు శుక్రవారం నుంచి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ మేరకు హారతులు అందించే ప్రదేశాల్లో భక్తుల మధ్య తోపులాట లేకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఒక్క రోజు బ్రహ్మోత్సవంగా పిలవబడే రథసప్తమి వేడుకల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేపట్టారు.





క్యాంపస్ ఆవరణలో జింక, కుక్క కళేబరాలు

ఎస్వీయులో స్వేచ్ఛగా చిరుత

జింక, కుక్క మృతదేహాల కంపు / విద్యార్థుల వసతి సముదాయాల్లోనూ..

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నెల రోజుల పైగా చిరుత పులి సంచరిస్తుందని ప్రత్యక్షంగా విద్యార్థులు, సిబ్బంది, ఉద్యోగులు చెబుతూనే ఉన్నారు. అయితే వర్సిటీ అధికారులు విద్యార్థులను, సిబ్బందిని అప్రమత్తం చేసినా, బయట వ్యక్తులు వాకింగ్ ఇతర ఇతర కార్యకలాపాల కోసం వర్సిటీలో అర్ధరాత్రి వరకు సంచరిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా వర్సిటీలో వాచ్ మెన్ సిబ్బంది కొరతతో పూర్తిస్థాయి పర్యవేక్షణ భద్రతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. వర్సిటీలో చిరుత పులి తిరుగుతుందని విద్యార్థులు, ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులను పెట్టి, సీసీ కెమెరాలు పెట్టి చిరుతని కనిపెట్టిఉంచామని చెప్పి చేతులు దులుపుకున్నారు. అయితే చిరుత తిరిగే మార్గంలో ఎలాంటి బోను సౌకర్యాలు ఏర్పాటు చేసి చిరుతను బంధించడం వంటి చేయకపోవడం దారుణమని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు తీవ్రంగా ఆక్రోసిస్తున్నారు. ఇటీవల కాలంలో పలుమార్లు చిరుత పులి సాయంకాలం 5:30 నుంచి 8 గంటల మధ్య ప్రాంతంలో విద్యార్థులకు, పరిశోధనలకు కనిపించి భయాందోళనలకు గురిచేసిందని వారు వాపోయారు. అయితే శుక్రవారం మధ్యాహ్నం నుంచి వర్సిటీలోనే ఐ బ్లాక్ సముదాయంలో విద్యార్థుల వసతి గహం సమీపాన రెండు జింకలు, ఒక కుక్క చెట్టుకు వేలాడుతూ చనిపోయి మతి చెంది కనిపించాయి. ఇవి రెండు దాదాపుగా రెండు, మూడు రోజుల క్రితం చిరుత పులి చంపి అక్కడ వేసి ఉండడంతో దుర్వాసన గమనించిన విద్యార్థులు, పరిశోధకులు అక్కడకు వెళ్లి చూడగా ఈ మతదేహాల ఆనవాళ్లు కనిపించాయి. దీన్నిబట్టి చూస్తే వర్సిటీలో చిరుత పులి విచ్చలవిడిగా సంచరిస్తుందని అర్థమవుతుంది. ఎస్వీయూ 1500 ఎకరాల విస్తీర్ణంలో ఎటువంటి ప్రహరీ గోడ లేని అడవి మార్గము, వేదిక్ మార్గము, సిమ్స్ మార్గాలు ఉన్నాయి. వర్సిటీలో చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, హాస్టల్ సముదాయాలు, ఇతర సముదాయాలు చుట్టుపక్కల వండిన అన్నం మిగిలిపోతే వేస్తే వాటిని తినేందుకు పందులు, కుక్కలు, జింకలు ఇతర అడివి జంతువులు వసతి గహ సముదాయాలకు వస్తుంటాయి. దీన్ని వేటాడే నిమిత్తం చిరుత పులి ఇటీవల కాలంలో ఎక్కువగా వర్సిటీ పరిసర ప్రాంతాల్లో తిరుగుతోంది. ముఖ్యంగా వేదిక్ వర్సిటీ, స్విమ్స్ సముదాయము, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల చుట్టుపక్కల ఇప్పటికే పలు రకాల జంతువులను ముఖ్యంగా కుక్కలు, జింకలను వేటాడిందని తెలుస్తోంది. వర్సిటీలోని ఐ బ్లాక్ సముదాయంలో చిరుత చంపిన జింకలు, కుక్క చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో విద్యార్థులు, పరిశోధకులు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు చిరుత గమనం, చిరుత జాడను గమనించి బోను ఏర్పాటు చేసి బంధించి విద్యార్థులకు, వర్సిటీ సిబ్బందికి భద్రత కల్పించాలని కోరుతున్నారు.

'కూటమి' కుయుక్తులు..!

వైసిపి కార్పొరేటర్ల అక్రమాస్తుల చిట్టాపై నిఘా
ఓటింగ్‌కు రానీకుండా పాతకేసులపైనా ఆరా
కూటమి అభ్యర్థిని ఖరారు చేయని జిల్లా మంత్రి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక రసవత్తరం కానుంది. వైసిపి హయాంలో కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా చేసిన అరాచకాన్ని 'కూటమి' సైతం తక్కువేం కాదన్న ధోరణితో కుయుక్తులు పన్నుతోంది.. కూటమికి బలం లేకపోవడంతో ఎలాగైనా డిప్యూటీ మేయర్ పదవి దక్కించుకునేలా పావులు కదుపుతోంది.. వైసిపి కార్పొరేటర్ల అక్రమ ఆస్తులపై నిఘా పెట్టడమే కాకుండా, పాత కేసులు తిరగదోడుతోందని విశ్వసనీయ సమాచారం. ఈనెల 3వ తేదీ జరగనున్న డిప్యూటీ మేయర్ ఎన్నికకు వైసిపి కార్పొరేటర్లను భయపెట్టి రానీకుండా చేసి డిప్యూటీ మేయర్ పదవి దక్కించుకోవాలన్నది కూటమి ఆలోచన. అయితే శుక్రవారం కూటమి అభ్యర్థిని ప్రకటించాల్సి ఉండగా ప్రకటించకపోవడం గమనార్హం. ముద్రనారాయణ, ఎస్‌కెబాబులు శుక్రవారం జిల్లా మంత్రిని కలిసారు. కూటమిలోని ప్రధాన నాయకత్వానికి వైసిపినుంచి కార్పొరేటర్లను తీసుకొచ్చే బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తోంది. మూడో తేదీ నాటికి కూటమికి బలం లేకపోతే వాయిదా వేసే అవకాశమూ లేకపోలేదు.

అయితే ఇప్పటికే వైసిపి కార్పొరేటర్లను ఆ పార్టీ రిసార్ట్సుకు తరలించింది. వైసిపి డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా 42వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్‌రెడ్డిని ప్రకటించింది. కూటమిలో టిడిపి అభ్యర్థిగా 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణతో పాటు, వైసిపిలో కార్పొరేటర్‌గా గెలిచిన 21వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి ఎన్నికల ముందు కూటమిలో చేరి పోటీ పడుతున్నారు. ఎలాగైనా డిప్యూటీ మేయర్ పదవిని బలం లేకున్నా 'దండన'తో సాధించాలన్నది ఆ పార్టీ యోచన. వైసిపి కార్పొరేటర్లు తమకు అనుకూలంగా ఓటు వేయాలని, లేదంటే అక్రమ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి రికార్డులను తెప్పించుకున్నట్లు సమాచారం. అనుమతి లేని కట్టడాలు, వారు చేస్తున్న వ్యాపారాల గురించి కూపీ లాగారు. వైసిపి కార్పొరేటర్లపై ఉన్న పాత కేసులను పోలీసుల ద్వారా ఆరా తీస్తున్నారు. ఎలాగైనా డిప్యూటీ మేయర్ పదవిని దక్కించుకుని చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌ల మెప్పు పొందాలని ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగానే సత్యప్రసాద్ శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో మకాం వేశారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎంఎల్‌ఎ సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ డిప్యూటీ మేయర్ వదులుకోకూడదని కూటమి నేతలు ఓ నిర్ణయానికి వచ్చి పన్నాగాలను రచిస్తుండటం గమనార్హం.

డిప్యూటీ మేయర్ దక్కితే ఆపై...

డిప్యూటీ మేయర్ పదవి కూటమి వశమైతే రానున్న రోజుల్లో మేయర్ పదవిని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి దక్కించుకోవాలన్నది కూటమి యోచన. వైసిపి కార్పొరేటర్లకు కూటమి నుంచి బెదిరింపులు వెళ్లడంతో భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుడైన ఎస్‌కె బాబు తనకు ఆరోగ్యం బాగోలేదని, తనను రాజకీయాల్లో బాగా వాడుకుని వదిలేశారని సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్టును విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రిసార్ట్సుకు వెళ్లిన వైసిపి కార్పొరేటర్లు కూటమి పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయకపోతే వారి కుటుంబ సభ్యులను వత్తిడి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇటు వైసిపి నేతలు తమ కార్పొరేటర్లు చేజారిపోకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, మాజీ ఎంఎల్‌ఎ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ మేయర్ చేజారకుండా జాగ్రత్తలు పాటిస్తున్నారు.

ఏదిఏమైనా మరో మూడు రోజుల్లో ఎస్విసెనెట్ హాల్లో జరిగే ఎన్నికల కోసం ఏర్పాట్లను ఎన్నికల అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పరిశీలించారు.

ఎస్వీ సెనెట్‌హాలు పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఫిబ్రవరి మూడో తేదీ డ్ప్యూటీ మేయర్ ఎన్నికల నిర్వహణకు ఎస్‌వి సెనెట్ హాలును ఎన్నికల అధికారి శుభం బన్సల్ పరిశీలించారు. పార్టీ ప్రతినిధులు విప్ జారీ ప్రతులను ఉదయం 9 గంటల నుంచి 11 గంటల లోపు జేసీ ఛాంబర్‌లో అందజేయాలని సూచించారు. తగినంత బందోబస్తు, సీటింగ్, మీడియా ఏర్పాట్లు నిబంధనల మేరకు ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి వీడియో రికార్డింగ్ ఉండాలని సూచించారు. మూడో తేదీ ప్రత్యేక సమావేశం 11 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో సంబంధిత కౌన్సిలర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు 11 గంటల కంటే ముందుగా సెనెట్ హాలులో హాజరు కావాలని, సెల్‌ఫోన్లు అనుమతి లేదని, ఐడీ కార్డు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవి మనోహర చారి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ అమరయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య, మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీ, తాసిల్దార్ అర్బన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో తీగలాగితే...

తిరుపతిలో కదిలిన డొంక ..!

దామినేడు ఇళ్ల వద్ద నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ



తిరుపతి రూరల్ దామినేడు ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం సెబ్ అధికారులు మెరుపు దాడి చేయడంతో ఒక్కసారిగా ఉలిక్కి పడింది. వివరాల్లోకెళితే..ఇటీవల అన్నమయ్య జిల్లా కోడూరులో నకిలీ మద్యం పట్టుబడటంతో సెబ్ అధికారులు మరింత లోతుగా విచారించడంతో కొన్ని దిగ్భ్రాంతికర విషయాలు బయటపడ్డాయి. దామినేడు ఇందిరమ్మ గహాలు వద్ద గల బి బ్లాక్ 61వ నెంబర్ ఇంటి వద్ద నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టు రట్టయింది. స్పిరిట్, నకిలీ లేబుల్స్‌తో బ్రాండెడ్ మద్యం తయారు చేసి తిరుపతి, కోడూరు పరిసర ప్రాంతాల్లో బెల్ట్ షాపులకు ముఠా సరఫరా చేస్తున్నారు. స్పిరిట్ 23 క్యాన్లు, నకిలీ లేబుల్స్, 6955 ఖాళీ బాటిళ్ల ను సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో సూత్రధారులైన ఎం ఆర్ పల్లెకు చెందిన చికెన్ శ్రీను, మహేష్, అయ్యప్పలు అరెస్ట్ కాగా కడప జిల్లా టీ.సుండుపల్లి మండలానికి గ్రామానికి చెందిన ప్రధాన సూత్రధారి వెంకటరమణ, జయబాబు పరారీలో ఉన్నారు. ఈ దాడుల్లో కడప, చిత్తూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్స్ నాగమల్లేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఏది ఎలా ఉన్నా 2020 నుండి నకిలీ ముఠా తమ దందా సాగిస్తున్నప్పటికీ పోలీసులు గుర్తించకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

న్యాయ విచారణ కమిషన్ తిరుపతికి రాక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల తొక్కిసలాట ఘటనపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్ హై కోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఎం.సత్యనారాయణ మూర్తిని శ్రీ పద్మావతి అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, జెసి శుభం బన్సల్ కలిసారు.



ఆర్యవైశ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

తిరుపతి సిటి : ఆర్యవైశ్యుల సంక్షేమానికి ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. శుక్రవారం కొత్తవీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సతీమణి సత్యవతితో కలిసి సారె సమర్పించారు.

- **చిన్నగట్టిగల్లులో..** ఎంఎల్‌ఎ పులివర్తి నాని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- **గూడూరు టౌన్‌లో**...గాంధీబొమ్మ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి, ఎంఎల్‌ఎ పాశిం సునీల్‌కుమార్ చిత్రపటాలకు ఆర్యవైశ్యులు పాలాభిషేకం చేశారు. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.



నేడు సామాజిక పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి జిల్లాలో 2,63,191 మందికి రూ.112.19 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తారీకు ఉదయం 6 గంటలకు నుండి పెన్షన్ల పంపిణీ ప్రారంభమవుతుందని, 100 శాతం పింఛన్ల పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసామన్నారు.

డ్రైవింగ్లో ఎమోషన్ వద్దు : సిఐ

బిఎన్ కండ్రిగ : వాహనాలు నడిపేటప్పుడు ఎమోషన్ వీడి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సబ్‌ఇన్స్పెక్టర్ విశ్వనాథనాయుడు సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బస్టాండ్ వద్ద భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. రహదారి నియమాలు కేవలం సూచనలే కాదని, లైఫ్‌సేవర్స్ అని అన్నారు. భద్రతను షార్ట్‌కట్ చేయకుండా సరైన మార్గాన్ని తీసుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపినవారికి జరిమానా విధించారు.

సాగుభూమికి పట్టాలివ్వండి : సిపిఐ

బిఎన్ కండ్రిగ : మండలంలోని కాటూరు రెవెన్యూ సర్వే నంబర్ 340 బివిసిఎఫ్ గ్రామ దళితులు ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న భూమికి పట్టాలివ్వాలని అనేకమార్లు తహశీల్దార్‌కు విన్నవించిన నేపథ్యంలో శుక్రవారం ఆర్ఐ మల్లయ్య, మండల సర్వేయర్ రాజ్‌కుమార్ భూమిని పరిశీలించారు. నాయకులు కత్తి ధర్మయ్య మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సర్వేచేసి, భూమిలేని దళితులకి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. కుక్కంబాకం, గాజులపల్లిల్లోనూ సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేపమన్నారు. నాయకులు కృష్ణయ్య, జలకమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

కుష్టునివారణపై అవగాహనా ర్యాలీ

బిఎన్ కండ్రిగ : కుష్టు నివారణపై వైద్యాధికారి దివాకర్‌బాబు అవగాహన కల్పించారు. జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు, టీచర్లతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. చర్మంపై స్పర్శలేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు చర్మం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలురాలిపోవడం, కాళ్లుచేతులు తిమ్మిర్లు పట్టడం వంటి సమస్యలు ఉంటే ఆరోగ్య కార్యకర్తలకు చూపించుకోవాలన్నారు. కుష్టు అని తేలితే ఉచితంగా మందులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు విద్యాసాగర్, సిహెచ్ వెంకటేశులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం : కుష్ఠువ్యాధి నిర్మూలనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వేణుంబాకం గ్రామంలో శుక్రవారం లెప్రసీ సర్వేను డాక్టర్ చైతన్య పరిశీలించారు. ఫిబ్రవరి రెండో తేదీ వరకు ఈ సర్వే జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఫీమేల్ సూపర్వైజర్ మైధిలి, సచివాలయ ఏఎన్ఎం అమరావతి,ఆశ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

కెవిబిపురం పిహెచ్‌సిలో స్విమ్స్ స్క్రీనింగ్ ప్రారంభం

కెవిబిపురం : స్విమ్స్ ఆధ్వర్యంలో కెవిబిపురం పిహెచ్‌సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభమైనట్లు వైద్యాధికారి డాక్టర్ కళారాణి కుమారి తెలిపారు. ఆదివారం విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో శుక్రవారం పరీక్షలు జరిగాయి. తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. బిపి, సుగర్ పరీక్షలతో పాటు నోటిక్యాన్సర్, రొమ్ముక్యాన్సర్‌మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్‌స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఫిబ్రవరి 3, 6, 7, 10, 11 తేదీల్లోనూ పరీక్షలు నిర్వహిస్తామన్నారు.



సురుటుపల్లి ఆలయానికి రూ.10 లక్షల విరాళం

పిచ్చాటూరు : అరుణా డెయిరీ (ఇకో డిజైన్ స్టూడియో) యజమాని మునిశేఖర్‌నాయుడు రూ.10 లక్షల రూపాయలను సత్యవేడు ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా సురుటుపల్లి ఆలయానికి విరాళంగా అందజేశారు. అనంతరం సురుటుపల్లి నిత్యాన్నదానం భవన్‌లో భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ఛైర్మన్ డి.ఇళంగోవరెడ్డి, పద్దురాజు, నాగలాపురం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

మోహన్‌కుమారికి రాష్ట్రస్థాయి అవార్డు

బిఎన్ కండ్రిగ : స్త్రీనిధి రుణం పొందడంలోనూ, రుణం చెల్లించడంలోనూ బిఎన్ కండ్రిగ క్రాంతి మ్యాక్స్ గ్రామైక్య సంఘం ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో జిల్లాకు ఓ గ్రామ సంఘాన్ని ఎంపిక చేయగా, తిరుపతి జిల్లాకు సంబంధించి స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ జివిబిడి హరిప్రసాద్ ఈ గ్రామసంఘాన్ని ఎంపిక చేశారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకూ రూ.186 కోట్లను 29వేల 300 మంది మహిళలకు స్త్రీనిధి ద్వారా అందజేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికైన క్రాంతి మ్యాక్స్ గ్రామ సంఘం సహాయకురాలు మోహనకుమారికి శుక్రవారం డిఆర్‌డిఎ పీడీ శోభన్‌బాబు చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు. క్రాంతిమ్యాక్స్ గ్రామ సంఘం ద్వారా రూ.70 లక్షలు రుణం తీసుకుని వందశాతం రుణాలు తిరిగి చెల్లించినట్లు తెలిపారు. స్త్రీనిధి ఎజిఎం హేమంత్‌కుమార్, మేనేజర్ వనజ, జయకుమార్, మల్లేశ్వరయ్య పాల్గొన్నారు.

సక్కుబాయి భౌతికకాయానికి నివాళి

పిచ్చాటూరు : వేలూరు గ్రామానికి చెందిన రావిళ్ల వెంకటాచలంనాయుడు పార్టీ ఆవిర్భావ మొట్టమొదటి సమితి అధ్యక్షులు. ఆయన సతీమణి సక్కుబాయి శుక్రవారం మృతిచెందారు. ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం శుక్రవారం ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఫీజు పోరుతో వైసిపి మరో నాటకం

ప్రజాశక్తి - క్యాంపస్

ఫీజు పోరు పేరుతో వచ్చే నెల 5వ తేదీన వైఎస్ఆర్ సీపీ తలపెట్టిన కార్యక్రమం వైఎస్ఆర్సిపికి రాజకీయ కార్యక్రమమే కానీ విద్యార్థుల కోసం కాదని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు హేమంత్ రాయల్ విమర్శించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కొట్టే హేమంత్ రాయల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5న వైఎస్సార్‌సీపీ చేపట్టే 'ఫీజుపోరు' కార్యక్రమం పోస్టర్‌ను వైసీపీ దొంగల ముఠా అంతాకలిసి విడుదల చేశారన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందని, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నదన్నారు.

కుట్టు మిషన్లు , హాకీ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ గూడూరు పట్టణంలోని డి.ఎన్.ఆర్ కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ లక్ష్మీ, పీఎం రావు దంపతుల ఆర్థిక సహకారంతో కుట్టుమిషన్లు, హాకీ కిట్లు, హాకీ క్రీడాకారులకు ప్రతినెలా అందించే పౌష్టికాహారం పంపిణీ చేసినట్లు క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు తెలిపారు. క్లబ్ కార్యదర్శి చోళవరం గిరిబాబు, టీడీపీ మునిగిరేష్, సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా టెక్ ఫెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్ టెక్ ఫెస్ట్ సధర్వ పేరుతో జరిగే ఈ ఈవెంట్ 28 ఫిబ్రవరి- మార్చ్ 1వరకూ జరగనుందని విసి వెల్లడించారు. పోస్టర్‌ను శుక్రవారం ఇంచార్జ్ విసి ఆచార్యులు వి.ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మల్లికార్జున, ఈసీఈ డిపార్ట్మెంట్ కో-ఆర్డినేటర్ బి.మాధవి, ఫ్యాకల్టీ కన్వీనర్ శ్రీనివాస పద్మజ పాల్గొన్నారు.






విద్యుత్ బస్సులు ఆర్టీసీకే ఇవ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలని, అసంఘటిత కార్మికుల సంక్షేమ చట్టం అమలు చేయాలని తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలిండియా ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య అన్నారు. సిఐటియు కార్యాలయంలో అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం అధ్యక్షతన సమావేశం జరిగింది. లక్ష్మయ్య మాట్లాడుతూ రవాణా వాహనాలను మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందువల్ల ఆర్టీసీ, ఆటోలు, ట్యాక్సీలు, ప్రైవేట్ వాహనాల కార్మికులు నష్టపోతారన్నారు. వాస్తవంగా ముడిచమురు ధర తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జిల్లా కార్యదర్శి శివకుమార్, పరశురాం, భాస్కర్, ఆటోరంగం నుంచి ప్రసాద్, వాసు, రమణయ్య, లక్ష్మయ్య, ఎలక్ట్రికల్ బస్సు సంబంధించి యువరాజ్ పాల్గొన్నారు.



కొలకుల వాగ్దేవి సేవలు అమోఘం

ప్రజాశక్తి -రామచంద్రపురం

మండలంలోని కమ్మ కండ్రిగ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న కొలకుల వాగ్దేవి సేవలు అమోఘం, ప్రశంసనీయమని కార్వేటినగరం డైట్ కళాశాల ప్రిన్సిపల్ వి.శేఖర్ అన్నారు. శుక్రవారం కమ్మ కండ్రిగ చేకూరి నాగమ నాయుడు ఎర్రమ్మల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో వాగ్దేవి ఉద్యోగ విరమణ సన్మాన సభ ఘనంగా జరిగింది. వాగ్దేవి 42 సంవత్సరాల ఉపాధ్యాయ వత్తిలో క్రమశిక్షణతో సమర్ధవంతంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు టి రాజశేఖర్ రెడ్డి, తెలుగు భాషాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు దొడ్ల ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువు విశ్వనాథ ఆచారికి హెచ్‌ఎం వాగ్దేవి పాదాభివందనం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్ బాబు, సీఎంఓ సురేష్ పాల్గొన్నారు.

అవగాహనతోనే కేన్సర్ నిర్మూలన

ప్రజాశక్తి - క్యాంపస్

'అవగాహనతోనే కేన్సర్‌ను నిర్మూలించవచ్చు' అని ఎస్వియు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సుధారాణి అన్నారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీలోని ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో మానవ హక్కులు, సామాజిక అభివద్ధి విభాగం, ఎస్వియూ ఉమెన్స్ హాస్టల్, ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వీకార్ టాటా ట్రస్టు వారి సహకారంతో సర్వైకల్ క్యాన్సర్ అండ్ హెచ్పివి వ్యాక్సిన్ పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సుధారాణి మాట్లాడుతూ క్యాన్సర్ నిర్మూలన అవగాహనతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరు దీని గురించి తెలుసుకొని జాగ్రత్త వహించాలని సూచించారు. ముఖ్యఅతిథి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ ఎందుకు వస్తుంది దానికి గల కారణాలు ఏమిటి వచ్చిన తర్వాత ఎలాంటి పరీక్షలు చేసుకుని దానికి నివారణ చర్యలు ఏ విధంగా తీసుకోవాలి అని వివరించారు. ఇప్పుడు సర్వైకల్ క్యాన్సర్ రాకుండా ఏ ఏ వయసులోనివారు హెచ్ పి వి వ్యాక్సిన్ ఎలా వేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవి, రంజిత్, శ్రీధర్ పాల్గొన్నారు.

16న సదస్సును జయప్రదం చేయండి

క్యాంపస్‌లో.. : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నంబర్2ను సవరించి అందరికీ మినిమం టైంస్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని ఆప్కాస్ రాష్ట్ర అధ్యక్షులు జి.చిన్నబాబు అన్నారు. జీవో 2 వల్ల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మధ్య వేతనాల విషయంలో తీవ్ర అసమానతలు ఉన్నాయన్నారు. మినమం టైంస్కేలుకు తిలోదకాలు ఇస్తూ గత ప్రభుత్వం జీవో7ను తీసుకొచ్చిందని, దాన్ని మార్చాలని ఉద్యోగులు కోరుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం సైతం ఇదే అన్యాయాన్ని కొనసాగిస్తోందని వాపోయారు. నాయకులు బాబునాయుడు, గంగయ్య, నందుగోపాల్, ఆలీ, ప్రభాకర్‌రెడ్డి, శంకరయ్య, చంద్రమ్మ, మునిలక్ష్మి పాల్గొన్నారు.

కార్మిక శాఖ మంత్రితో భక్తవత్సలం నాయుడు



ప్రజాశక్తి -రామచంద్రపురం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను చంద్రగిరి నియోజకవర్గం, రామచంద్రాపురం మండలం, కమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కొడవకంటి భక్తవత్సలం నాయుడు శుక్రవారం ఉదయం అమరావతిలోని మంత్రి పేషీలో కలిశారు. కార్మికులకు లేబర్ కార్డులు, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. భవన కార్మికులు, వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భక్తవత్సలం నాయుడు కోరారు. దీనిపై మంత్రి స్పందించి కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

విజయసాయిరెడ్డిని చేర్చుకునేది బిజెపినే

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విజయసాయిరెడ్డి కన్నింగ్ కాబట్టే ఆయనను జగన్ పక్కనపెట్టారని, బిజెపి ఆయనను పార్టీలోకి తీసుకునేందుకు ఆసక్తి చూపుతోందని టీడీపీ నేత, బలిజనాడు కన్వీనర్, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు డాక్టర్ ఓ.వి.రమణ ఆరోపణలు చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయ్ సాయి రెడ్డి బ్లాక్‌మెయిలర్ అన్నారు. రాజకీయాల్లో అతి విశ్వాసం, అహంకారం కనబరిస్తే ఆ పార్టీకి మనుగడ ఉండదని, ఏపి, తెలంగాణలో ఇది జనం చెప్పిన వాస్తమన్నారు. నాయకులు గౌరవం కోసమే రాజకీయాల్లో ఉంటారని, అవమానం జరిగే చోట ఉండరని సరైన సమయంలో వెళ్లిపోతారన్నారు. భవిష్యత్‌లో పవన్‌కల్యాణ్ పక్కన విజయసాయిరెడ్డి చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం విజయసాయిరెడ్డికి అలవాటన్నారు.

'యన్ఐటిటిటిఆర్' తో 'ఎంబియు' ఒప్పందం.

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి)



పరస్పర భాగస్వామ్యంతో పరిశోధనలలో మంచి పురోగతి సాధించవచ్చని (యన్ఐటిటిటిఆర్) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఉషా నటేశన్ అన్నారు. చెన్నై లోని యన్ఐటిటిటిఆర్ తో చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని మోహన్ బాబు విశ్వవిద్యాలయం సంస్థల మధ్య విద్యా, పరిశోధన పురోగతిని పెంపొందించే లక్ష్యంతో సహకార భాగస్వామ్యానికి అధికారికంగా అవగాహన ఒప్పందంపై సంతకం చేసారు. కార్యక్రమంలో అకడమిక్ అఫైర్స్ వి రమణ, ఏఐయంయల్ విభాగ అధిపతి ప్రొఫెసర్ బి నరేంద్ర కుమార్ రావు, పరిశోధన డిప్యూటీ డీన్ ప్రొఫెసర్. ఇ పరిమళసుందర్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణ : కమిషనర్

తిరుపతి టౌన్ : నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

లేఔట్లలో మౌలిక వసతులు కల్పించాలి

తిరుపతి పట్టణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న లేఔట్లలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ఆధ్వర్యంలో సూరప్పకశం, నగరి వద్ద ఏర్పాటు చేసిన లేఔట్లను, నగరి, రేణిగుంటలలోని పార్కులను శుక్రవారం ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలిసి ఉపాధ్యక్షులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా లేఅవుట్లలో ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. అనంతరం ఇఎస్ఐ ఆస్పత్రి వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌లో భోజనం నాణ్యతను పరిశీలించారు.

ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారిగా విక్రమ్‌కుమార్‌రెడ్డి

తిరుపతి టౌన్ : తిరుపతి జిల్లా నూతన ఎస్సీ సంక్షేమ, సాధికార అధికారిగా డైరెక్టరేట్ నుంచి వచ్చిన విక్రమ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. అన్నమయ్య జిల్లావాస్తవ్యులైన విక్రమ్‌కుమార్‌రెడ్డి 2022 గ్రూప్1 అధికారిగా సెలక్ట్ అయ్యారు. వీరు జెఎన్‌టియు అనంతపురంలో బిటెక్ ఇఇఇ కోర్సులో గోల్డ్‌మెడల్ సాధించారు. ఎస్సీల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి తనవంతు బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు.

ట్రాన్స్‌జండర్స్ దృక్పథంలో మార్పు తేవాలి

ప్రజాశక్తి - క్యాంపస్

సర్వోదయ మహిళసంక్షేమ సంఘం, మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా మహిళా విశ్వవిద్యాలయంలో 'ట్రాన్స్ జండర్స్ హక్కుల రక్షణ చట్టం 2019 రూల్స్, 2020లోని నిబంధనలు' అనే అంశంపై ఒక్కరోజు అవగాహనా కార్యక్రమము హిమానిటీస్ బ్లాకు 1 సెమినార్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వియూ విశ్రాంత ఆచార్యులు ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్ దృక్పథంలో మార్పులు తీసుకు రావాలని, అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వివరించారు. ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్రీ ల్యాండ్స్ జర్నలిస్ట్ డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యాన్ని పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబన పెంచుకుంటే సమాజం గుర్తిస్తుందన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ ట్రాన్స్ జెండర్సు ఉన్నటువంటి సమస్యలను, గరీమ్ గహ గైడెన్స్ పిపిటి ప్రదర్శన ద్వారా వివరించారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమి పూజ

కెవిబిపురం : అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ చేయడం తన పూర్వజన్మ సుకృతమని ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం అన్నారు. అంబేద్కర్ అందరివాడని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కొనియాడారు. తహశీల్దార్ మునిరత్నం, ఎంపిడిఓ రాధారాణి, టిడిపి మండల అధ్యక్షులు రామయ్యనాయుడు పాల్గొన్నారు.

నల్లపరెడ్డి గోపాల్ మహనీయుడు

కోట : వేలాదిమంది ప్రజల ఆకలి తీర్చిన ఘనత నల్లపరెడ్డి గోపాల్‌రెడ్డికి దక్కుతుందని మాజీ ఎన్‌డిసిసి ఛైర్మన్ నల్లపురెడ్డి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన విగ్రహం వద్ద 37వ వర్ధంతి నిర్వహించారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. మాజీ ఎంపిపి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్ నివాళి అర్పించారు.

మహాకుంభాభిషేకంలో ఆర్‌కె రోజా

పుత్తూరు టౌన్ : చెర్లోపల్లి శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ నూతన మహా కుంభాభిషేకంలో మాజీ మంత్రి ఆర్‌కె రోజా పాల్గొన్నారు. అర్చన, హారతి తీర్థ ప్రసాదాలతో, వేదమంత్రాలతో పూజారులు ఆర్‌కె రోజాను ఆశీర్వదించారు.

క్రైం న్యూస్

గిరిజన యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

చంద్రగిరి మండలం దిగువ కాశిపెంట్ల ఎస్టీ కాలనీకి చెందిన కొత్తకోట చంగయ్య కుమారుడు కె. బాలు (24) కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. గురువారం కడుపు నొప్పి తీవ్రం కావడంతో వడిశాకు తిని ఇంట్లోనే పడుతూ లేస్తూ వచ్చి కుప్పకూలాడు. కంగారుగా కుటుంబ సభ్యులు నిలదీయగా తనకు కడుపు నొప్పి తీవ్రమైందని, తట్టుకోలేక వడిశాకు తిన్నానని తెలపడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్ల సూచనల మేరకు చికిత్స నిమిత్తం 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కె.బాలు సాయంత్రం మతి చెందాడు. కుటుంబ ప్రధాన సంపాదనాపరుడు మతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. భార్య నందిని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అదుపుతప్పి కాల్వలోకి దూసుకెళ్లిన కారు

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

మండలంలోని పూతలపట్టు -నాయుడుపేట జాతీయ రహదారిలో తొండవాడ వద్ద అదుపుతప్పి కారు కాల్వలోకి దూసుకు వెళ్లిన సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. చంద్రగిరి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు ... బెంగళూరు నుంచి తిరుమలకు వెళుతున్న కారు అతివేగంతో ప్రయాణిస్తూ అదుపుతప్పి రోడ్డుకు పక్కన ఉన్న కాలువలోకి దూసుకుని వెళ్లి నిలిచిపోయింది. ఈ సంఘటనలో వసుధ, మను అనే ఇద్దరికీ రక్త గాయాలు అయ్యాయి. చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దిరెడ్డి అక్రమాలపై విచారణ చేపట్టాలి : బొజ్జల

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడవిని మింగి అక్రమ అటవీ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పి.ఆర్.గెస్ట్ హౌస్ నందు పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో చాలా దూరంగా దట్టమైన అటవీ ప్రాంతం ఉందనీ, ఆ అడవి మధ్యలో సువిశాలమైన రోడ్డు నిర్మించి, దారి పొడుగునా వెళితే వందలాది మామిడి చెట్లు, పశువుల కోసం నిర్మించిన భారీ షెడ్లతో పదుల కొద్దీ ఎకరాల్లో విస్తరించిన వ్యవసాయ క్షేత్రం విస్తరించారన్నారు. అత్యంత విలాసవంతమైన భవంతి ఉందన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులకు ఒక్క చదరపు గజం అటవీ భూమి తీసుకోవాలన్నా సవాలక్ష అడ్డంకులని అన్నారు. పెద్దిరెడ్డి ఎకరాలకొద్దీ అటవీ భూముల్ని దర్జాగా కబ్జా చేసేసి, దాన్నో వ్యవసాయ క్షేత్రంగా మార్చేసి, విలాసవంతమైన భవనం నిర్మించుకున్నాడన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పెద్ది రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దూరవిద్య పరీక్షలు త్వరితగతిన నిర్వహించాలి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పరిధిలో ఉన్న దూరవిద్య పరీక్షలు త్వరితగతిన నిర్వహించాలని అఖిల పక్ష విద్యార్థి సంఘాల నేతలు శుక్రవారం విసికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 3వ తేదీ నుంచి జరగాల్సిన పరీక్షలు ఇప్పటికే వాయిదా వేయడంతో విద్యార్థులు చాలా అవస్థలు గురి అవుతున్నారని వాపోయారు. దూరవిద్య పరీక్షలు దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 32 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నప్పటికీ విద్యార్థుల దగ్గర నుండి గత సంవత్సరం పరీక్ష ఫీజులు కట్టించుకొని ఇప్పటికీ పరీక్షలు నిర్వహించలేకపోవడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని పరీక్షలు త్వరగా నిర్వహించాలని కోరారు. దూరవిద్య పరీక్షల నిర్వహణపై రేపటిలోగా స్పష్టమైన నిర్ణయం తెలియజేయకపోతే దూరవిద్య విద్యార్థులతో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమానికి శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్ కుమార్, చిన్న, మల్లికార్జున, ఆర్కేనాయుడు పాల్గొన్నారు.

భూమనది అరాచకపు ఆలోచనలే: ఆర్.సి మునికృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అరాచకపు ఆలోచనలు ఉన్న వ్యక్తి అని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తిరుపతిలో జరిగిన ఎంపీ ఎన్నికలు గాని, కార్పొరేషన్ ఎన్నికలు గాని, టౌన్ బ్యాంక్ ఎన్నికలు గాని అన్ని దౌర్జన్యాలతో నిర్వహించారని తిరుపతి నగరపాలక సంస్థ 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికష్ణ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమన కరుణాకర్ రెడ్డి రాజకీయాలు మానుకోవాలని, ఆయనపై, ఆయన కుటుంబం పై తిరుపతి ప్రజలకు విశ్వాసం లేదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జగన్నాథం, సుధాకర్ రెడ్డి, శ్రీధర్, నాగప్రతాప్, ముని పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

మండలంలో స్వయం ఉపాధి పథకాల రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో త్రివిక్రమ రావు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామకార్యదర్శులు, గ్రామసచి వాలయ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ, ఈబీసీ, రెడ్డి, కమ్మ, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కులాల కార్పొరేషన్ ద్వారా 2024-25 సంవత్సరంలో సబ్సిడీపై స్వయం ఉపాధి పథకాల రుణాలను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులని, తెల్లరేషన్ కార్డు, కుల దవీకరణ పత్రం, ఆధార్ కార్డు కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తిరుపతి సిటి : తిరుపతి పరిధిలోని 132 కె.వి రేణిగుంట నుండి తిరుపతి లో లైను కండెక్టర్ మరమ్మత్తులు కారణంగా ఫిబ్రవరి 1వ తేదీ తిరుపతిలోని పాలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ విన్నకోటి చంద్రశేఖర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసంపురం, సాయి నగర్, కేశవయిన్ గుంట, టెలిఫోన్ కాలని, మార్కెట్ యార్డు తదితర పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.



డిగ్రీ కళాశాల అడ్మిషన్ల కరపత్రం ఆవిష్కరణ

పుత్తూరు టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉందని, దాన్ని మరింతగా అభివృద్ధి చేయాలని నగరి ఎంఎల్ఎ గాలి భానుప్రకాష్ అన్నారు. ఎంఎల్ఎ నివాసంలో పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్లకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని అధ్యాపకులకు సూచించారు. డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు ఉన్న కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు డిగ్రీలో చేరాలని కోరారు.